---

# ఇతర మేదియు లేదు యెఱగ మింతేకాని

ప: ఇతరమేదియు లేదు యెఱగ మింతేకాని రతికెక్కె పనులెల్లా రామచంద్రుడె వో

చ: ధనమై చేరేవాడూ దైవమై కాచేవాడు మనసులో దలచేటి మాధవుడే

మునుకొన్న గ్రామములై ముందర నుండేవాడు కొన నాలుక మీదటి గోవిందుడే వో

చ: దేహమై వుండేటివాడూ దినభోగమైనవాడు యూహల శ్రీవెంకటేశు డితడొక్కడే

మోహాచారమైనవాడు మోక్షమై నిలిచేవాడు సాహసించి నమ్మగల సర్వేశు డితడే

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla